నత్తనడకన భవన నిర్మాణ పనులు

- మూడేళ్ల నుంచి ధన్వాడలో కొనసాగుతున్న కస్తుర్బా
- ఏళ్ల తరబడి సాగుతున్న సొంత భవన నిర్మాణ పనులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు..


పస్పుల వద్ద నిర్మించిన నూతన కస్తుర్బా భవనం

మరికల్: సొంత భవన నిర్మాణ పనులు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతున్నాయి. ఏన్నో బాలరిష్టాల మధ్యన మరికల్ కస్తుర్బా గాంధీ పాఠశాలను ధన్వాడ కస్తుర్బా భవనంలో కొనసాగించాల్సిన పరిస్థితి దాపురించింది. అక్కడ ఒక్క గదిల్లో రెండు తరగతుల చొప్పున విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని పస్పుల వద్ద కొనసాగుతున్న కస్తుర్బా పాఠశాల సొంత భవనం పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఏళ్ల తరబడిగా సాగుతున్నాయి. మూడేళ్ల నుంచి కస్తుర్బా గాంధీ పాఠశాలకు దిక్కు.. ముక్కు లేకుండా పోయింది. సమస్యను పరిష్కరించాల్సినా ప్రజాప్రతినిధులు, అధికారుల వైఫ్యలం కారణంగా వీరి చేతులో విద్యార్థినులు ఆట బొమ్మల మారారు. కొత్త మండలంగా ఏర్పడిన మరికల్‌లో అప్పట్లో ఐదేళ్ల నుంచి ఓ అద్దె భవనంలో పాఠశాలను కొనసాగించారు. అద్దె తక్కువగా కావడంతో ఇంటి యాజమాని ఖాళీ చేయించారు. మరోపక్క సొంత భవనం కోసం అపట్లో ప్రభుత్వం భూమి సర్వే నంబర్ 449లో 5 ఎకరాల స్థలంలో కస్తుర్బా పాఠశాల నిర్మాణం కోసం అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భూమిపూజ చేశారు. ఆ స్థలం 1983లో అప్పటి ప్రభుత్వం తమకు అప్పగించిందని రైతులు అడ్డుకోవడంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఒకవేళ అద్దెభవనాలు ఉన్న నెలకు రూ. 40వేల వరకు డిమాండ్ పలకడంతో చేసేంది లేక మూడేళ్ల క్రితమే ధన్వాడకు మార్చారు. ఎట్టాకేలకు పస్పుల వద్ద ప్రభుత్వం స్థలంలో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు.

చివరి దశకు పనులు..

పస్పుల వద్ద నిర్మిస్తున్న కస్తుర్బాగాంధీ పాఠశాల భవన పనులు ప్రస్తుతానికి చివరి దశకు చేరుకున్నాయి. మరోమూడు నెలల్లో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాల్సిన పనుల విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో స్పందించిన అధికారులు పనులు పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను సంప్రదిస్తే బిల్లుల ఆలస్యం కారణంతో పనులు ముందుకు సాగడం లేదని చెబుతున్నారు. వచ్చే విద్యా ఆకడామిక్ నాటికి భవనం అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



సంబంధిత అధికారులు స్పందించి పస్పుల వద్ద నిర్మిస్తున్న కస్తుర్బా భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలి. ధన్వాడలో చాలి చాలని గదుల్లో విద్యార్థినులు కష్టాల మధ్యన చదువులు కొనసాగిస్తున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వచ్చే విద్యా ఆకడామిక్ నాటికి భవనం అప్పగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– రాజేష్, మరికల్

వచ్చే విద్య సంవత్సరానికి అందిస్తాం..

కస్తుర్బా భవన నిర్మాణ పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. భవనానికి కలర్, కరెంట్, గదుల్లో బండల పనులు సాగుతున్నాయి. నాలుగు నెలల్లో పనులు పూర్తిచేసి వచ్చే విద్య సంవత్సరానికి భవనం అప్పగించేందుకు చర్యలు తీసుకుంటాం.

– రాము, డీఈ

క్లుప్తంగా

ఎస్సీఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీబీ వెంకటేష్



కోస్గి: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీఆర్‌పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన సీబీ వెంకటేష్‌ను నియమించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం రాష్ట్రస్థాయి విస్తృత కార్యకర్తల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షుడు బలరాం, రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో పలువురు సంఘ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నారాయణపేట రూరల్: పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో పతాంజలి యోగా సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం విజయవంతమైంది. విశ్వమానవత సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ అల్లూరి శ్రీనివాసచౌదరి హాజరై 150మందికి పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ జ్యోతి, క్లబ్ కార్యదర్శి వెంకటయ్య, రఘువీర్ యాదవ్, సురేష్, రాజేందర్, వెంకటేష్, సాయికుమార్, ఉష, మున్న, శశి, ప్రియాంక, మల్లికార్జున్, రాజు, బాలప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మరికల్: ఆరు నెలల క్రితం చిరుత దాడిలో మృతి చెందిన దూడకు పరిహారంగా బాధిత రైతుకు అటవీ శాఖ అధికారులు గురువారం ఆర్థిక సాయం చేశారు. మండలంలోని రాకొండకు చెందిన శివారెడ్డికి చెందిన లేగదూడ ఆరు నెలల కిందట వ్యవసాయ పొలం వద్ద చిరుత దాడిచేసి దూడను చంపేసింది. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు పంచనామా నిర్వహించి బాధిత రైతుకు బీట్ ఆఫీసర్ నవీన్‌కుమార్ రూ. 15వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, జయసింహారెడ్డి, వెంకట్రాములు, శ్రీను పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం



ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రం పంచాయతీలో ప్రత్యేకాధికారిగా విధులు చేపట్టిన ఎంపీఓ ఎల్లేని రాజుకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కిరణ్ మాట్లాడుతూ ప్రత్యేక పాలనలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌరీ శంకర్, రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి ఘన సన్మానం



మాగనూర్: మండలంలోని బైరంపల్లిలో పంచాయతీ పాలకవర్గానికి గురువారం ఎంపీటీసీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీ పాలకవర్గ సభ్యులు ఐదు సంవత్సరాలపాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి చేసిన సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మంజుల, నాయకులు పురుషోత్తంగౌడ్, బస్వరాజ్, సుతారి రవి, ఈశ్వర్ యాదవ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలను పునరుద్ధరించాలని వినతి

కోస్గి: రైతులు గతంలో తీసుకున్న పంట రుణాలకు సంబంధించి బ్యాంకు అధికారులు రైతుల ఖాతాలను హోల్డ్ చేయడంతోపాటు రుణాలు చెల్లించాలని లీగల్ నోటీసులు పంపుతున్నారని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజీరెడ్డి, మండల అధ్యక్షుడు తిమ్మాయపల్లి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, నాయకులు రాంచంద్రయ్య, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.



'నిలువు రాళ్లు' విద్యా మాసపత్రిక అందజేత


మాస పత్రిక ప్రారంభ సంచికను అందజేస్తున్న డీఆర్పీ, తదితరులు

కోస్గి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన పలు కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన 'నిలువు రాళ్లు' విద్యా మాస పత్రికకు సంబంధించి ప్రారంభ సంచికను గురువారం పలువురు అధికారులకు అందజేశారు. విద్యా శాఖ డీఆర్పీ వీరు మల్లేష్, సీఆర్పీలతో కలిసి కొడంగల్ క్యాంప్ కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితోపాటు కోస్గిలో తహసీల్దార్ శ్రీనివాసులుకు, ఎంపీడీఓ కాళప్పకు ఆయా అధికారుల కార్యాలయాల్లో కలిసి ప్రారంభ సంచికలను అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు జియోద్దీన్, బాల్‌రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐగా సోమనర్సయ్య



కోస్గి: స్థానిక సీఐగా పనిచేసిన జనార్దన్ గౌడ్ బదిలీ కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ సీఐగా పనిచేస్తున్న సోమ నర్సయ్య బదిలీపై వచ్చి కోస్గి సీఐగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు, యువకులు, నాయకులు, అధికారులతో కలిసి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. నూతన సీఐ సోమ నర్సయ్య ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ సిద్ధం చేసిన నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో యాదవ కులాన్ని అభివృద్ధి చేస్తూ, గొర్రెల కాపర్ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య, రాజేందర్, రమేష్, రవికుమార్, జిల్లా అధ్యక్షులు తిరుపతి యాదవ్, గోపాల్, బాలప్ప, రఘు, నర్సింహులు, తిరుమల యాదవ్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ మండల కమిటీ అధ్యక్షుడి ఎన్నిక

కోస్గి (మద్దూరు): సేవాలాల్ మహరాజ్ మండల కమిటీ అధ్యక్షుడిగా పల్లెగడ్డతాండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక కన్యాకాపరమేశ్వరీ అలయంలో గిరిజన నాయకులు కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సోమ్లానాయక్, హన్మంత్‌నాయక్, మేఘనాథ్, రాంచందర్, శ్రీను, గౌరవాధ్యక్షుడిగా కృష్ణనాయక్, పాండునాయక్, ప్రధాన కార్యదర్శులుగా చందర్‌నాయక్, నర్సనాయక్, రామ్‌సింగ్, తారాసింగ్, కార్యదర్శులుగా లక్ష్మణ్‌నాయక్, రాము నాయక్, కో– శాధికారులుగా రవినాయక్, చిరంజీవి, కృష్ణనాయక్, సురేష్‌ను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కొత్తపల్లి మండలాధ్యక్షుడిగా పరమేష్‌నాయక్

కొత్తపల్లి మండల సేవాలాల్ మహారాజ్ కమిటీ అధ్యక్షుడిగా పరమేష్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా లాలునాయక్. కిశోర్‌కుమార్, గౌరవాధ్యక్షుడు పాండునాయక్, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, చందర్‌నాయక్, కార్యదర్శిగా శ్రీనునాయక్, రమేష్, సలహాదారులుగా రవి, సూర్యనాయక్, శ్రీను, అనిల్ తదితరులు ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని గిరిజనులు సన్మానించారు.

సాయినాథుడికి వెండి కిరీటం వితరణ


సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

కోస్గి: స్థానిక లక్ష్మీవేంకటేశ్వర శివసాయి అయ్యప్ప అలయంలో షిర్డిసాయి నాథుడికి ఓ భక్తుడు వెండి కిరీటం వితరణ చేశారు. మండల పరిధిలోని బిజ్జారం గ్రామానికి చెందిన పటేల్ బస్వరాజ్, మహాదేవమ్మ దంపతులు గురువారం పూజల అనంతరం స్వామివారికి వెండి కిరీటాన్ని అలంకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వెండి కిరీటం అందజేసిన భక్తులను సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మ్యాకల నర్సింహులు, సాయి సేవాదళ్ ప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన



మక్తల్: మండలంలోని మంతన్‌గోడ్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఆడపిల్లలను విధిగా చదివించాలని, ఆడపిల్లల చదువుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, సిబ్బంది రేణుక, అనిత పాల్గొన్నారు.

సామాజిక భద్రత పథకాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

నర్వ: గ్రామీణ ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు సామజిక భద్రత పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఏపీజీవీబీ మేనేజర్ ఆంజనేయులు అన్నారు. గురువారం యాంకిలో కళాజాత బృందంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సామజిక భద్రత పథకాలపై మాటలు, పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించారు. సైబర్ నేరగాళ్లతో ప్రమాదం పొంచి ఉందని ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకునేందుకే కళాజాత చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్ ఆంజనేయులు, ఫీల్డ్‌ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, కళాజాత బృందం సభ్యులు విజయ్, మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ సభ్యుల శ్రమదానం


ఆలయాన్ని శుభ్రం చేస్తున్న సభ్యులు

మరికల్: మండల కేంద్రంలోని హనుమాన్‌వాడ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు గురువారం శ్రమదానం నిర్వహించి ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. శుక్రవారం అమావాస్య రోజు నిర్వహించే ప్రత్యేక పూజలు, భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదానం సందర్భంగా ఆలయాన్ని శుభ్రం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తీర్థప్రసాదలతోపాటు అన్నదానం స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నిందితుడిని శిక్షించాలి

మక్తల్: మాగనూర్ మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచారాని పాల్పడిన నిందితుడు శంకరప్పపై పొక్సో అమలు చేసి కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద అన్నారు. స్థానిక ఐఎస్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు రోజుల క్రితం బాలికపై అదే గ్రామానికి చెందిన వివాహితుడు శంకరప్ప కత్తితో బెదిరించి అత్యాచారం చేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు మహాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సందేహం, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఊట్కూరు: చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రిగా అశ్విని, కలెక్టర్‌గా విజయ్, ఎమ్మెల్యేగా భార్గవి, డీఈఓగా అలేఖ్య, ఉపాధ్యాయులుగా రామలింగమ్మ వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథరావు, నర్సింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోండి


నారాయణపేటలో మాట్లాడుతున్న సీఐ భగవంత్‌రెడ్డి


కోస్గిలో చలాన్లు తనిఖీ చేస్తున్న ఎస్సై శ్రీనివాసులు

నారాయణపేట రూరల్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన వాహనదారులకు గతంలో పోలీసు శాఖ విధించిన జరిమానాలకు సంబంధించి రాయితీ సౌకర్యం కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని సీఐ భగవంత్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని వివిధ చౌరస్తాలో వాహనదారులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న చాలన్లను రాయితీతో చెల్లించడానికి గత నెలలో గడువు ముగిసిదని, ప్రభుత్వం తిరిగి ఈ నెల 15 వరకు సమయం ఇచ్చిందన్నారు. వాహనదారులు వెంటనే చెల్లించాలని కోరారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోస్గి: వాహనదారులు చలాన్ల చెల్లింపు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని చలాన్ల వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి చలాన్లు ఉన్న వాహనదారుల నుంచి రాయితీపై జరిమానాలు వసూలు చేశారు. ఈ అవకాశం ఈ నెల 15 వరకు పొడిగించారని, చలాన్లు ఉన్న వాహనదారులు ఆన్‌లైన్‌లో నిర్ణీత జరిమానాలు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం మండలంలోని వాహనాలను తనిఖీ చేసి చలాన్లు ఉన్న వాహనదారుల నుంచి రాయితీపై జరిమానాలు వసూలు చేశారు. ఈ మేరకు ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు.

కృష్ణా: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ నవీద్ సూచించారు. గురువారం మండలంలోని జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీచేసి మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి, వాహనాలను నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సురేంద్రబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కృష్ణాలో వాహనాలను తనిఖీచేస్తున్న ఎస్ఐ

సమ్మెను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు

నర్వ: ఈ నెల 16న, దేశ వ్యాప్తంగా కార్మిక, కర్షకులు నిర్వహించే సమ్మెను జయప్రదం చేద్దామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం లంకాల్‌లో కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు.. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని, కార్మిక చట్టాల నాలుగు కోడ్స్‌ని రద్దు చేయాలన్నారు. పీఎఫ్ పింఛన్ రూ. 6వేలుకి పెంచాలని, పీఎఫ్‌లో కార్మికులు జమచేసుకున్న డబ్బులు సరళంగా తీసుకునే విధంగా చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం చేపట్టే సమ్మెలో అందరు పాల్గొని విజయవంం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు తిరుపతమ్మ, మండల నాయకులు శేఖర్, నాగేష్, మనెమ్మ, నాగమ్మ, చంద్రమ్మ, జయమ్మ, బాలకృష్ణ, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి


బోయిన్‌పల్లిలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. మండలంలోని బోయిన్‌పల్లి పంచాయతీ కార్యదర్శికి గురువారం వినతిపత్రం అందించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12,769జీపీల్లో 60వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, భద్రత లేని ఉద్యోగంతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఈ నెల 16న కార్మిక, 56 రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో గురునాథ్, గోవింద్, ఆశప్ప పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మాగనూర్: మండలంలోని నల్లగట్టు మారెమ్మవ్వ ఆలయం సమీపంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మల్లేష్ కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని గంగావతి ప్రాంతానికి చెందిన హన్మంతు(55) గత కొన్నేళ్లుగా నల్లగట్టు ప్రాంతంలో రాయికొట్టి జీవనం సాగిస్తుండేవాడు. అయితే ఐదేళ్లుగా ఇదే ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవిస్తుండగా.. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందాడని ఎస్ఐ చెప్పారు. ఈ ఘటనపై హన్మంతు సోదరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి


డ్రెయినేజీల్లో మురుగు తొలగింపు పనులను పరిశీలిస్తున్న కమిషనర్ మహ్మద్‌ఖాజా

అమరచింత: ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆయా వార్డులను స్వచ్ఛతగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని, ప్రధానంగా డ్రెయినేజీల శుభ్రతంగా చేసేందుకు శ్రీకారం చుట్టామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో గురువారం పారిశుద్ధ్య కార్మికులతో మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింపు పనులు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగుకాల్వలపై శాశ్వతంగా స్లాబ్‌లు వేసుకున్నారని, అలాంటి వారి ఇళ్ల ముందు వాటిని తొలగించి కాల్వల్లో నిల్వ ఉన్న మురుగును తొలగించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపల్ సిబ్బంది అలాంటి వాటిని గుర్తించి తొలగించక ముందే స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులు కాల్వల్లోని మురుగును తొలగించేందుకు వీలు లేకుండా మురుగుకాల్వలపై బండలు వేయడం, సిమెంట్‌తో వాటిని కప్పి ఉంచడం నేరమన్నారు. పట్టణంలో తాగునీటి అవసరాలతోపాటు ఇంటి పరిసరాల పరిశుభ్రత వ్యవహారాలపై వార్డుల వారీగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. దోమల వ్యాప్తి నివారణకు ఫాగింగ్ చేపడుతున్నట్లు వెల్లడించారు.

మత్స్యకారులను ఆదుకోవాలి


ఫిషరీష్ కమిషనర్, కలెక్టర్‌ను సన్మానిస్తున్న మత్స్యకార సంఘం నాయకులు

ఆత్మకూర్: మత్స్యకారులకు ప్రభుత్వం ద్వారా వలలు, బోట్లు, తెప్పలు ఇతర సామగ్రిని అందించాలని మత్స్య సహకార సంఘం రాష్ట్ర నాయకులు అశ్విన్‌కుమార్, పుట్ట బాలరాజు అన్నారు. గురువారం రామన్‌పాడ్ ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఫిషరీష్ కమిషనర్ గోపి, కలెక్టర్ తేజస్ పవార్‌ను సత్కరించి వినతిపత్రం అందజేశారు. మదనాపురం నుంచి రామన్‌పాడు మీదుగా ఆత్మకూర్ వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, రామన్‌పాడు గెస్ట్ హౌస్‌కు మరమ్మతు చేపట్టాలని కోరారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ డైరక్టర్ మురళీకృష్ణ, ఏడీ రహ్మాన్, నాయకులు లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రూ.500 కే సిలిండర్


దరఖాస్తుదారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

అమరచింత: ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల్లో ఒకటైన రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్‌కు దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల వివరాలతో ఇంటింటికీ వెళ్లి మరోమారు సర్వే చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజా తెలిపారు. పట్టణంలోని రెండో వార్డులో తమ సిబ్బందితో కలిసి గురువారం అర్జీదారుల పత్రాలతో ఇంటింటి సర్వే చేపట్టారు. ఆధార్ కార్డు నంబర్, గ్యాస్ సిలిండర్ బుక్ నంబర్లు సరిగా ఉన్నాయా.. లేవా అన్న విషయాలను తెలుసుకుంటున్నామన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికీ వెళ్లి పూర్తిస్థాయిలో వినియోగదారుల వివరాలను నమోదు చేయడానికి తగు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మున్సిపల్ ఆర్ఓ క్రిష్ణయ్య, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.